తొలి కూర్పు
1956

ముద్రణ:
లీలా ప్రెస్, విజయవాడ-2

వెల: 0—8—0

సమస్య

"నా బుల్లిపల్లకీ యేదీ? నేను పడుకునే పందిరి పట్టె మంచం ఏదీ? నాకు డాన్సుచెప్పేమాష్టారు ఎప్పుడు వస్తారు? మా అమ్మదగ్గిర కెళ్ళిపోవాలి, బాబూ! ఆ వీధిలో కుడిచేతి వైపు తిరిగితే పెద్ద పచ్చమేడ మాదే నే వెళ్ళిపోతాను" అంటూ విమల రాగాలుపెట్టనిదినం లేదు ఇరుగు పొరుగు వారి కందరికీ ప్రతినిత్యం ఇ దొక వింత దృశ్య మైపోయింది లేకలేక ఒక్కగాని ఒక్క కూతురు పుట్టింది కదా అని లలితా, శాస్త్రీ ఎన్నివిధాలో విమలవింతప్రవ ర్తనకి కారణమేమిటో తెలుసుకుందామని విశ్వప్రయత్నం చేశారు రాత్రిపడితే చాలు, విమల చీకటిగదిలో కెళ్ళి "బాబా! నాకు చాకలెట్లు తెచ్చావా? నా బుల్లిపిల్ల నన్ను కరిచిందని దాన్ని ఎందుకు కొట్టావు? అమ్మా నేనూ రైలెక్కి తాతగారింటి కెడితే నువ్వు నాకోసం బెంగెట్టుకోవూ" అని ఏవేవో తనలో తాను మాట్లాడుకునేది విమలను లలిత భ ర్తకు చూపిస్తూ "ఏమి టండీ! అది మాట్లాడేది? వింతవింత వస్తువులగురించీ, మనకి తెలియని ప్రదేశాలగురించీ, మనుష్యులగురించీ మాట్లాడు తూంది ఇంత చిన్నవయస్సులో- పట్టుమని ఆరేళ్ళు లేవు- మతి చెడు తుంద టారా? డాక్టరుకి చూపించారు కదా! ఏమన్నా రాయన పోనీ, ఈ కొంప వదిలేద్దామా?" అంటూ

లలిత తనకూతురుగురించి అహోరాత్రాలు, ఏకధారగా విలపిస్తూండేది

“లలితా! మన అమ్మాయి ఇంతకుపూర్వం ఇలా వాగేదంటావా?” అని శాస్త్రి చీకట్లో ఒక్కర్తే కూర్చుని కూనిరాగాలు తీస్తూన్న విమలవైపు చూపుతూ భార్యని అడిగాడు

“మొన్నరాత్రి హోరుగాలి వీచిందికదూ! అప్పుడు ఉబ్బెత్తుగా లేచి ‘నా బొమ్మరిల్లు డాబామీద వుంది! తడిసిపోతుంది, బాబూ!’ అంటూ ఏడ్చి మళ్ళా పడుకుంది అప్పణ్ణించీకూడా నాదగ్గిరకి రావడం మానేసిందండి! ‘రా తల్లీ నేను ఎ అమ్మనిగా! ఎందుకే అంత కోపం?’ అని దగ్గిరకి తీసికొనబోతే కసిరికొట్టినట్లు ‘నువ్వు కాదు, నా అమ్మవి. మా అమ్మ వేరేవీధిలో వుంది! ఎందుకు నీదగ్గిర వున్నా అమ్మవిడిచిపెట్టేసి వెళ్ళిపోయిందో కనుక్కుంటూ వుండు!’ అంటూందండి ఏందారో!”

విమలమనస్సు గ్రహించేందుకు శాస్త్రి సర్వవిధాలా ప్రయత్నించాడు విమల మాటల్లో చెప్పే వస్తువులన్నీ కొని తెచ్చాడు వెర్రితల్లి మతిభ్రమించిందేమో, ఎక్కడ హఠాత్తుగా వీధులంట పడి, ఏ బండికింద పడిపోతుందో అని వెయ్యికళ్ళతో లలితా శాస్త్రీ కాపాడుతూవచ్చారు

విమల రాత్రిళ్ళు పడుకుని, “ఆఁ! రాజకుమారి దగ్గిరకి వెళ్ళేందుకు రాజకుమారుడు బల్లైపోయేవాడు. తర్వాత

రాజకుమారి ఏం చేసేదమ్మా అప్పుడే నిద్రపోతున్నావా? ...కథ చెప్పమ్మా పోనీలే! సగం సగం కథ చెబితే నీకు మొండితేలు కుడుతుంది అంతే " అని తనలో తాననుకునేది దగ్గరకెళ్ళి లలిత "తల్లీ! ఏమిటమ్మా పలవరిస్తున్నావు?" అని అడిగితే, "నే నేం పలవరించడం లేదు! మా అమ్మ కథ చెబుతూంటే ఊ కొడుతూ వింటున్నాను" అని సమాధానం చెప్పేది

"విమలా! నేను నీ కెప్పుడూ ఆ కద చెప్పలేదు కదమ్మా' ఆ కథ ని కెవరు చెప్పారు?"

"మాఅమ్మకెన్నోకథలొచ్చును మాఅమ్మ చెప్పింది. అమ్మా, అమ్మా! నన్ను తీసికెళ్ళమా! నికోసం బెంగ పెట్టుకున్నానమ్మా! ' అని ఏడ్చి ఏడ్చి విమల పడుకునేది

ఏదేనా గాలి ఆవరించిందేమోనని లలిత అనుమానపడి తాడితోపులోకి శకునం అడగేందుకు బైలేరింది వాడు ఏదో మంత్రించి ఇంతబూడిద ఇచ్చాడు ఎన్ని మందులిచ్చినా, ఎంతమంత్రించినా, ఎన్నిస్నానాలు చేయించినా విమల మాత్రం మామూలుధోరణి మానలేదు పైగా నెర్రిపిల్ల ఈ మందులూ, మాకులూ, విబూధులూ చూసి హడిలిపోయింది ఎందుకో రాను రాను బెంగతో 'అమ్మా! అమ్మా!' అంటూ కాదామరె తినట్లు ఏడ్చేది

లలిత ఏదో పనితో ందరలో ఉన్న సమయం కనిపెట్టింది విమల తిన్నగా వీధిలోకి వచ్చి, నలుమూలలా పరకాయించి

చూసి, తిన్నగా రోడ్డుపక్కగా నడుచుకుంటూ పోయింది నాలుగురోడ్ల మొగను వచ్చి నిలబడి, తేరిపారి ఇళ్ళకేసి చూసింది కుడిచేతి వీధిలోకి మళ్ళింది పచ్చమేడదగ్గి రాగింది నెమ్మదిగా మెట్లెక్కి తలుపుదగ్గిర కెళ్ళి "అమ్మా! అమ్మా!" అని పిల్చింది లోపలనుంచి పద్మావతి వచ్చి తలుపు తెరవగానే "అమ్మా!" అని బారుమని ఏడుస్తూ ఎతుకోమని చేతులుచాచింది పద్మావతికి ఏం చేయడానికీ తోచింది కాదు ఎతుకోకుండానే వీధిలోకొచ్చి నలుమూలలా పరకాయించి చూసి 'ఇక్కడీ పిల్లని ఎవరు వదిలివుంటారు చెప్మా?' అనుకుని "అమ్మాయీ! నువ్వు ఎవరి అమ్మాయివి? ఇక్కడికెందు కొచ్చావు?.. దారి తప్పావా? దా! ఓ ఇల్లెక్కడో చెప్పు తీసి కెళ్ళి దిగపెడతా" నంది

"అమ్మా! ఇన్నాళ్ళూ నన్నొక్కర్తినె అక్కడ ఎందుకు వదిలేశావు? నీకోసం బెంగెట్టుకున్నానమ్మా!" అని గబగబా ఇంట్లోకినెళ్ళింది! పద్మావతికి ఆశ్చర్యం అపరిమితంగా కల్గింది "అమ్మా! నా గజ్జె లేవి? నాకు పుట్టినరోజునా పసెల్వ్యలగౌను కుట్టించావు అదేదే? అన్నీ ఎందుకు దాచేశావమ్మా! నా వుయ్యాలా ఏదీ?" అని లోపల గదులన్నీ వెతికడం మొదలెట్టింది, విమల

అప్పుడే బైటనుండి ప్రభాకరం రాగానే పద్మావతి—

"ఏమండీ! ఈ వింత చూశారా! ఈ అమ్మాయి ఎవరోకాని, లోపలికొచ్చి, గజ్జెలూ, గౌనులూ, ఉయ్యాలా అనీ—తా నీ ఇంట్లో వుండి, ఎరుగున్నట్లు అడుగుతూంది మన

రాజ్యాన్ని జ్ఞాపకం తెస్తూందండీ, ఈపిల్లకి ఈ వస్తువులన్నీ ఇక్కడవున్నట్లు ఎలా తెలుసునో! నా రాజ్యం! రాజ్యం! ఏలోకంలో ఆడుకుంటున్నావో కదా! నాకడుపున చిచ్చుపెట్టి వెళ్ళిపోయావు మళ్ళా ఈవేళ ఈపిల్ల నిన్ను జ్ఞాపకానికి తెస్తూందే'' అంటూ బొరు మని ఏడ్చింది. ప్రభాకరాని కేమీ పాలుపోయింది కాదు, ఏమీ అర్థమైందికాదు లోపలికి వెళ్ళగానే

"బాబా! నాకు చాకలెట్లు తెచ్చావా? నాబుల్లిపిల్లి పిల్ల యేదీ?'' అని విమల అడిగింది ప్రభాకరం ఆశ్చర్యపోయి, ''నువ్వెవరమ్మా'' అని ఎత్తుకున్నాడు ప్రభాకరానికీ పద్మా వతికీ రాజ్యంసంగతే జ్ఞాపకమొచ్చింది

ఈపిల్ల ఎవరు? ఇక్కడ ఈ ప్రభాకరం ఇంట్లో పుట్టి పెరగలేదే! చీకటిపడగానే ముసుపు రాజ్యం వాడుకునే వెండిగిన్నె తెప్పించుకునే విమల అన్నం తింది పద్మావతిని దగ్గరపడుకోమని రాజకుమారునికథ చెప్పమంది

'రాజ్యం! నువ్వు ఈజన్మలో ఈపిల్లరూపంలో పుట్టా వేమిటితల్లీ!' అని పద్మావతి విమలను అక్కున చేర్చుకుంది.

ఓనాడుప్రొద్దున్న ప్రభాకరంగుమ్మంలో ఇనపపాదాల చప్పుడు వినిపించింది పోలీసులు! "ఏమండీ! మీా ఇంటికి విమల అనే చిన్న పిల్ల వచ్చిందా?" అని ఆనమాళ్ళు చెప్పి అడిగారు లోపలనుంచి పద్మావతి రాలేదనీ, మాకు తెలియ దనీ చెప్పమని ప్రభాకరాన్ని దీనంగా వేడుకుంది కాని, ప్రభాకరం పద్మావతిమాట వినక జరిగిందంతా చెప్పి విమ

లను చూపించాడు. విమల పద్మావతి భుజం దిగకండా "అమ్మా! అమ్మా! నేను పోనే!" అని గుక్కపెట్టి ఏడ్చింది

పోలీసులు విమలను కనుగొన్నవైనాలు శాస్త్రికి తెలియచేయగానే, శాస్త్రి, లలితా ప్రభాకరంఇంటి కొచ్చి "మీకు మేము ఆజన్మాంతం కృతజ్ఞులం మాపిల్ల ఎక్కడికి పారిపోయిందీ తెలియక నిద్రాహారాలు లేకండా పలవరించి పోతున్నాము విమలా! దా! తల్లీ! చెప్పకండా పారిపోయావా!" అన్నారు కాని విమలమాత్రం పద్మావతిచంక దిగలేదు శాస్త్రి, లలితా నయాన్నీ భయాన్నీ చెప్పి చూశారు కాని, విమలమాత్రం చంక దిగనని పద్మావతి కంఠం పట్టుకు వేళ్ళాడింది శాస్త్రి విసుగెత్తి, వళ్ళుమరచి, విమలని ఛెళ్ళున దెబ్బకొట్టి రెక్కపట్టుకు లాగబోయాడు ప్రభాకరానికి ఈ దృశ్యం చాలా అసహ్యంగా కనిపించింది

చుట్టుపక్కలవాళ్ళు "తగ్వాత పంపుతారు లేవయ్యా" అని అన్నారు శాస్త్రి మొండితనంలో "నా బిడ్డని తీసుకుపోడానికి మీ రెవరూ అడ్డురావడానికి విమలా! వస్తావా లేకపోతే కొట్టేస్తా!" నని బెదిరించి పద్మావతిమీద పడబోయాడు పరిస్థితులు శ్రుతిమించి రాగాన పడ్డాయి ప్రభాకరం ఉగ్రుడై పోయి, "ఏయ్! నువ్వెవరు, ఇక్కడి కొచ్చి ఈ హంగామా చేయడానికి? నీ పిల్లైతే, ఏవిధంగా తీసికెళ్ళగలవో ఆవిధంగా తీసికెళ్ళు అంతేగాని యిక్కడ అంత అమానుషంగా ప్రవర్తించడానికి వీల్లేదు" అన్నాడు

"వీరిద్దరూ కలిసి నాపిల్ల కేదో మందెట్టి మనస్సు విరిచేశారు. చూడండి మిమ్మల్ని ఏంచేస్తానో" అంటూ శాస్త్రి, లలితని వెంటేసుకుని, గిరుక్కుమని తిరిగి వెళ్ళి పోయాడు

శాస్త్రి వచ్చి బలవంతంగా తీసుకుపోదామని చెయ్యి కూడా చేసుకున్నప్పటినుండీ విమలకి విపరీతమైన జ్వరం తోపాటు వెర్రిభయంకూడా పట్టుకుంది రాత్రిళ్ళు ఉల్కెత్తుగా యేడుస్తూ "అమ్మా! నేను వెళ్ళనే" అని పలవరిస్తూండేది ఆగంతుకి మనస్తత్వం తెలియక ప్రభాకరం గుంజాటన పడ్డాడు .
పద్మావతి తన పూర్వదుఖాన్ని, విమలను చూసుకుని మర్చిపోయింది



పిడుగులాంటివార్త! పిల్లని దొంగిలించాడనే నేరం క్రింద ప్రభాకరం కోర్టుకీడ్వబడ్డాడు శాస్త్రి ఇంతపనిచేస్తాడని ప్రభాకరం అనుకోలేదు తాను నిర్దోషినని ప్రభాకరానికి పూర్తిగా తెలుసును

జడ్జీగారు కేసు విచారణ చేయసాగించారు ఇరు పక్షాలవారూ తర్కవితర్కాలలోకి దిగారు ఆఖరికివిమలసాక్ష్యం కూడా తీసికొన్నారు కాని, జడ్జీకి తీర్పుచెప్పడానికి ఇదొక పెద్ద సమస్య ఐపోయింది శాస్త్రదృష్టిలో శాస్త్రి కేసు నెగ్గింది కాని, విమల గతేమిటి? విమల కన్నతల్లిని తండ్రిని కన్నవారిగా పరిగణించదే! జడ్జీతీర్పు ప్రకారం, విమలను శాస్త్రి తనింటికి

తీసుకుపోతే విమల బెంగెట్టుకుని చనిపోదూ! ఎటువంటిసమస్య! పోనీ ఈ సమస్యను పరిష్కారంచేయవలసిందని ఏ మహాఋషి నేనా అడిగితే? ఆయన ఏమంటారో!

"అమ్మా! బిడ్డ పూర్వజన్మవాసనతో తిరిగి జన్మించింది దీనినిబట్టియైనా, ఆత్మకు ఆద్యంతాలు లేవని తెలుసుకోండి కొంతకాలానికి ఈ పూర్వజన్మస్మృతి పోవచ్చును అప్పుడు మీరు కన్న తల్లీ, తండ్రీ కాబట్టి బిడ్డను తీసుకుపోవచ్చును" అని పరిష్కారం చేస్తాడనుకుందాము ఇతే పూర్వజన్మస్మృతి కొంతకాలానికి పోవచ్చునని ఎవరు చెప్పగలరు? ఒకవేళ పోవచ్చుననే అనుకుందాము ఐతే ఒక వాతావరణంలో, అమ్మా, నాన్నా అనిపిలుస్తూ మమతా, మమకారం పెంచుకున్న విమల కొంతకాలం తర్వాత, తానుపెరిగి పెద్దదైన ఆ గృహం, ఆమాతృవాత్సల్యం వదలి, తిరిగి శాస్త్రి ఇంటికి వెళ్లగలదా? ఈ సమస్యకి మన మెటువంటి పరిష్కారం ఇవ్వగలం? మీ రేమంటారు? ఈ సమస్య మిమ్మల్ని ఎదుర్కొంటే మీ రేం చేయబోతారు? నాకు తెలియదుకాని విమలని తల్చుకుంటే నా కిప్పటికీ గుండె పగిలిపోతుంది? ఎటువంటి సమస్య!

—o—

ఆగ్గాన్

ఇంటి చుట్టూరా, తెర వేసుకున్నట్లు చూర్లమ్మట, ఏకధారగా వర్షం పడుతూంది ఈఇంటిమీదకాకి ఆఇంటిమీద వాలకుండా వుంది ఆరాత్రి ముసుగుతన్ని ఎవళ్ళకివాళ్ళం పడుకున్నాము ఇంటితలు పెవరో తట్టినట్లుంది ఆవేళ, అన్నయ్యతో కన్నబాబు కుక్కపిల్లని తెచ్చిఇస్తానని చెప్పినప్పటినుంచీ, నాకు ప్రపంచం అంతా బుల్లికుక్కపిల్లలాగే కనిపించేది రాత్రిళ్ళు కాస్త ఆకు అల్లాడితేచాలు, ఉలిక్కిపడి 'అదిగో! కన్నబాబు కుక్కపిల్ల తెస్తున్నాడు అదిగో! వినిపించడం లేదూ! దానిమెడలో కట్టిన మువ్వలచప్పుడు!' అని లేచి అమ్మని వేధించుకుతినేవాణ్ణి

ఇంటితలుపు మళ్ళీ చప్పుడైంది చలిచేత వణుకుతూన్న గొంతు వినిపించింది తెరచిన గొడుగు మూసినశబ్దమైంది 'మోహన్! ఒరేయ్ మోహన్!' అని పిలుపు వినిపించింది నేను గుభాలున లేచాను. ఔను! ఆపిలుపు నాకు పరిచితమే అన్నయ్యని అలాగే పిలుస్తాడు, కన్నబాబు. అన్నయ్య మంచం దగ్గిరకి పరుగెత్తాను మాఅన్నయంటే నా కెంతేనా భయం అందులోనూ నిద్రపోతూన్నప్పుడు, వాణ్ణి ఎవరేనా లేపా

రంటే అమ్మో! మీద విరుచుకుపడతాడు! ఎట్లాగ! కుక్క పిల్ల! అమ్మతో చెప్పాను ఇంటిపనంతా చేసుకుని అప్పుడే నడుంవాల్చిం దమ్మ అమ్మ లేచి 'నాయనా! మోహన్! బాబా చూడు! నీకోసం కన్నబాబు వచ్చాడురా!' అంది అన్నయ్య ముసుగుతీసి 'ఆ! కన్నబాబా! ఛా! కన్నబాబూ లేడు ఎవరూ లేరు! నిన్ను లేపింది తమ్ముడేనా? వాడికి ఎవళ్ళుపిలిచినా కన్నబాబుగొంతుకలాగే వినిపిస్తుందిలే! వెధవ కుక్కపిల్ల!'

''ఒరేయ్ మోహన్! మోహన్! తలుపుతియ్యరా! బట్టలు తడిసిపోతున్నాయి''

అన్నయ్య లేచాడు, బద్దకంగా, నన్ను తిడుతూ ఎందుకో నన్ను తిట్టడం! నేను అమ్మ పమిటకొంగుచాటుని నక్కి, బిక్కు బిక్కుమంటూ చూస్తున్నాను అన్నయ్య తలుపు తెరుస్తూంటే నేను కళ్ళు పెద్దవిచేసుకొని కన్నబాబు చేతుల కేసి చూశాను తెల్లగా వుంది మెల్లగా ఇటూఅటూ కదులు తూంది ఆనందంతో నాకు ఒళ్ళు తెలియలేదు అన్నయ్య వున్నాడన్నమాటకూడా మర్చిపోయి ఒక్కపరుగున వెళ్ళి కుక్కపిల్లని లాక్కున్నాను. అన్నయ్య, నన్నూ కుక్కపిల్లనీ కసిరికొడతాడేమో నని భయంవేసింది కుక్కపిల్లని చేత్తో పట్టుకుని తలదువ్వుతూ అన్నయ్యకేసి జాలిగా ఆనందంగా చూశాను ఎందుకో నాబుల్లికుక్కపిల్లకూడా అన్నయ్యకేసి నీలాల్లా మెరిసిపోయేకళ్ళతో ఒక్కసారి చూసి నాగుండెల్లోకి

దూరడం మొదలెట్టింది. అన్నయ్యముఖంలో నవ్వు కనిపించింది

"తమ్ముడూ, ఏదిరా! కుక్కపిల్ల ఓమాటు నన్ను చూడనివ్వరా!. ఒరేయి కన్నబాబూ! నువ్వు ఆవేళ కుక్కపిల్లనిఇస్తానని చెప్పినప్పటినుంచీ వీడు పగలూ రాత్రికూడా కుక్కపిల్లగురించి అదే పలవరించడం మొదలెట్టాడురా! పైగా నీకు తెలుసునో తెలియదో, వీడు రోజూ మీఇంటికివచ్చి, మీ కుక్కకడుపుమీద చెవిపెట్టి, కుక్కపిల్ల ఏంచేస్తూందో వినేవాడు! ఇంటికొచ్చి, ''అమ్మా! మన కుక్కపిల్ల వాళ్ళమ్మ కడుపులో బబ్బుని 'అమూ! అమూ! నీదగిరకొచ్చేస్తా! ఎప్పుడు అమూ! నీతో ఆడుకోడం!' అంటూందే'' అని అమ్మతో చెబుతూవచ్చాడు సరేరా! మంచిపిల్లనే ఇచ్చావు! సరిగ్గా తల్లిపోలికే!'' అంటూ కుక్క-ల్ల గోళ్ళు లెక్కపెడుతూ అన్నయ్య చుంచున్నాగు

కన్నబాబు వెళ్ళిపోయాక తలుపుగడియవేసి అన్నయ్య పడుకున్నాడు నాకు ఏంచేయడానికీ తోచిందికాదు నాన్నకి చూపించవద్దూ కుక్కపిల్లని! నాన్నకి కుక్కలంటె చాలాఇష్టం కుక్కలగురించి ఆయనకి ఎన్నికథలొచ్చునని? కుక్కపిల్లని పట్టుకుని నాన్నమంచందగ్గర కెళ్ళాను మెళుకువగానే వున్నారు. కళ్ళుమూసుకుని, ఏదో ఆనందంలో కూనిరాగం తీస్తున్నారు లేపకండా, కుక్కపిల్లని ఆయనగుండెలమీదపెట్టి ''నాన్నా! కళ్ళుతెరిచి మీగుండెలమీద ఏమిటుందో చెప్పుకోండి!''అందా

మనుకున్నాను. కాని అమ్మ జ్ఞాపకంవచ్చింది "అమ్మా! పడుకుని నాన్న ఎప్పుడైనా కూనిరాగంతీస్తూంటే మట్టుకు పల్కరించకే! ఎందుకంటే నాన్నఅప్పుడు ఏదో పద్యంగురించి ఆలోచిస్తున్నా రన్న మాట"

నాన్నని పలకరించకండా మళ్ళీ, అమ్మ పక్కదగ్గిర కెళ్ళి కూర్చున్నాను అమ్మముఖంమీది కుంకుంబొట్టు కోహినూరులా మెరిసిపోతూంది లేపుదా మనుకున్నాను కాని, ఎందుకో 'పాపం!' అనిపించింది అమ్మ పక్కనే కూర్చున్న వాణ్ణి లేచి, కిందకూర్చుని కుక్కపిల్లను దింపాను నేలమీద ఆగకండా నా కాళ్ళమధ్య, బద్ధకంగా వొణుకుతూ దూరడం మొదలుపెట్టింది. కుక్కపిల్లను ఎలాగో అలాగ నిద్రనుండి లేపుతాననుకో! ఆడుకోడ మెలా? ఒంతి ఎగురవేస్తే చప్పుడవుతుంది అమ్మో! అన్నయ్యలేచి నన్ను చంపెయ్యడూ! గుండెలమీద కుక్కపిల్ల నెట్టుకుని, అమ్మప్రక్కని పడుకున్నాను ఎప్పుడు పట్టిందో నిద్ర నాకు తెలియదు కాని కుక్కపిల్ల మూలంగా మెళుకువవచ్చేసింది తల్లి దగ్గిర పాలు త్రాగడం అలవాటు చొప్పున కుక్కపిల్ల, నాకాలివేలు నీకడం మొదలెట్టింది

కుక్కపిల్ల కేంపేరు పెట్టాలో అనే సమస్యమీద ఇంట్లో పెద్దపెద్ద చర్చలు జరిగాయి "నాకు నువ్వు పేరుపెట్టు అమ్మా!" అని నాకుక్కపిల్ల ఓనాడు వచ్చి నాకాళ్ళమీద తలపెట్టి గారాబంగా అడిగింది ఇంట్లో కుక్కపిల్లపేరు గురించి

చీట్లు వేయడానికి నిశ్చయమైంది అందరం కూర్చున్నాము ఎవరి కిష్టమైనపేరు వారివారిచీటీలమీద వ్రాశారు ఆఖరికి, అన్ని చీటీలనూ కలిపి కుప్పగా పెట్టాము చిటీ తీసేందుకు కుక్కపిల్లని వదిలాము అది వయ్యారంగా తోకవూపుకుంటూ వెళ్ళి ఎర్రచీటీ నోటితో కరుచుకు నాదగ్గరకొచ్చింది నేను ఒక్కగంతు వేశాను తెరిచిచూస్తే 'ఆర్గాస్' అని వ్రాసి వుంది ఆ ఎర్రచీటీ నాది ఎర్రకాగితంమీద నేను ఎందుకు వ్రాశానో ఎవ్వరికీ తెలియదు- ఒక్క నాకూ నాకుక్కపిల్లకీ తప్ప. ఎర్రరంగంటే నాకుక్కపిల్లకి ఎందుకో కళ్ళు చెదిరి పోతాయి అందుకే ఆ చీటీ ఎత్తింది ఆర్గాస్ అన్నపేరు నాకెందుకంత ఇష్టమో తెలుసా? నాన్న యులీసస్ కథ చెబుతూ అతని కుక్క ఆర్గాస్‌గురించి ఎంతో బాగా చెప్పారు అప్పట్నించీ కుక్కపిల్లని సంపాదించుకుని ఆర్గాస్‌పేరు పెట్టుకుందామని కలలుకంటూండేవాణ్ని

ఆర్గాస్ వయస్సు బహుశా నెల వుంటుందేమో! ఎనా మంచిబలంగా వుండేది కొత్తగా వచ్చినప్పుడు నిద్రలో ఉలిక్కిపడిలేచి దానిఅమ్మకోసం "కుయ్యో! కుయ్యో!" మని ఏడ్చేది దగ్గర కెళ్ళిచూస్తే కళ్ళమ్మట నీళ్ళుకూడా కారినట్లు కనిపించేది ఎందుకో! ఒంటరిగా నన్ను ఇంట్లోవదిలేసి, అమ్మ తాతగారింటికి వెళ్ళినప్పుడు నేను కడుపు పగిలేఏడుపుతో గడిపిన రాత్రుల్ని జ్ఞప్తికి తెచ్చింది నాఆర్గాస్ఏడుపు

చెల్లాయి బొమ్మలకొలువులో ఓచిన్నపందిరిపట్టెమంచం వుంచి దానిమీద చెల్లాయి తన రబ్బరుబొమ్మను పడుకోబెట్టి జోలపాటలు పాడుతుంది. మమ్మల్నెవళ్ళనీ ఆబొమ్మలకొలువు దగ్గిరకి రానిచ్చేది కాదు ఓనాడు ప్రొద్దున్నే లేచి చూస్తును గదా, ఆగ్రాసుని ఆపందిరిపట్టెమంచంమీద పడుకోబెట్టి జోకొడుతూంది చెల్లాయి

"చెల్లాయి! నువ్వెంత మంచిదానివే! ఇప్పుడు ఆగ్రాసుకి ఒప్పుకొప్పాలు చెయ్యానుకదూ!" అని చెల్లాయిపక్కకి జరిగి, ఆమెతోపాటు జోలపాటలు పాడాను ఆగ్రాస్ పందిరి మంచంమీద పడుకోడం చూసి "అమ్మా! కనకపుసింహాసనమున శునకము కూర్చుండబెట్టి " అని పాడుతూ నాన్న విరగబడినవ్వారు నాకు సుమతీశతకంమీద చాలాకోపం వచ్చింది ఆగ్రాసుకి, ఆడుకుందుకు ఆ పుస్తకమిచ్చేద్దామనుకున్నాను కాని చూరులో నాన్నదాచిన పేముబెత్తం కనిపించింది

ఆగ్రాస్ ఎంత అందంగా పెరిగి పెద్దదవుతూందనుకున్నారు! మంచిజాతికుక్క అవడంచేత ఎటువంటి పాడు అలవాట్లూ ఉండేవికావు అందరితో టీ, తలలోని నాలికలా మెలిగేది అమరకోశంలోని శ్లోకాలు నాన్నకి అప్పచెప్పడం చేత నాన్న సంతోషించి నాకు దీపావళినాడు, అర్ధరూపాయి బహుమతీ ఇచ్చారు ఆ అర్ధరూపాయతోటి, ఆగ్రాసుక మువ్వలున్న నల్లనిబెల్టు కొని మెడకు కట్టాను అది పరుగెడుతూంటే

కొన్నివందలపిట్టలు "కిచ, కిచ" లాడుతూ ఎగిరిపోయిన ట్లుండేది దొడ్లో మొక్కలమధ్య ఎండలో ఆగ్రాస్, వెల్లకితలా నాలుక్కాళ్ళూ పైకిచాచి పడుకునేది మొక్కజొన్న పొత్తులోని గింజలు తినడానికి వచ్చేపక్షులకి దీన్నిచూస్తే ఎంతేనా భయంగా వుండేది ఒక్కొక్కప్పుడు కాకి బాదకి ధ్వజంఎత్తి ఆగ్రాస్ పరుగెడుతూంటే నాకు షికారి లక్ష్మయ్య జ్ఞాపక మొచ్చేవాడు

నాన్నకి తోటన్నా, తోటపెంచడమన్నా చాలా సరదా ఆయనకి కాస్తతీరికకల్గితే ఏదోపద్యంగురించి ఆలోచనలోపడి కూనిరాగాలు తీస్తూ తోటలో మొక్కలమధ్య, ఏదో దోహదంచేస్తూ కూచోడం అలవాటు నాన్నప్రక్కనే ఆయనకట్టుకున్న ఊడిపోయినపంచి గోచీతో ఆడుకుంటూ ఆగ్రాసు వుండేది ఓనాడు గోతులుతవ్వి, నాన్న మొక్కజొన్న గింజలు పాత్తున్నారు వెనకాతలనుంచి ఆగ్రాస్ నాన్నపాతిన గింజలను రెండుకాళ్ళతోటీ తవ్వి బైటికితీసి తినడం ప్రారంభించింది నాన్న నన్ను కూకలేశారు అప్పుడప్పుడు ఆగ్రాస్వల్ల నాకు చివాట్లు తగులుతూండేవి

మా ఇంట్లో ఆవుపాడి వుండేది పాలెవాడు పాలుపితికి దూడని ఆవుదగ్గిరకి పాలుకుడిచేందుకు వదిలేవాడు ఆవుదూడ పాలు తాగేసి ఆ యెండలో ఒళ్ళు తెలియకుండా 'ఛంగ్, ఛంగ్' మంటూ గంతులువేసేది దాని గంతులుమూలంగా కొత్తిమీరమడీ, తోటకూరమడీ పూర్తిగా ధ్వంసమయేవి నాన్నకిపాలేరాడిమీద చాలాకోపంవచ్చేది ఓనాడుఓతమాషా జరిగింది. మామూలుగా కడుపునిండాక మాబులి ఆవుదూడ

గంతులు వేస్తూ దొడ్డి అంతా పరుగెత్తుతూంది. అంతవరకూ నాతో ఆడుకుంటూన్న ఆర్గాస్ రయ్యిమని దొడ్లోకి పరుగెత్తింది. 'తా చెడ్డ కోతి వనమంతా చెరచిం'దన్నట్టు ఆర్గాసు కూడా ఆవుదూడతో బాటు తోటని ధ్వంసం చేయడానికి బైలుదేరిం దనుకున్నాను. కాని, ఆర్గాస్ తిన్నగా ఆవుదూడ దగ్గర కెళ్ళింది. ఓసారి రెండూ మూతులు వాసన చూచుకున్నాయి. ఆర్గాస్, దూడ మెడకున్న పలుపు నోటితో కరచుకుని దాన్ని ఈడ్చుకువచ్చి కట్టేరాతిదగ్గర నుంచుంది. ఇంట్లో వాళ్ళనందర్నీ పిలిచి, ఆర్గాస్ తెలివితేటలు చూపించి, ఎంతో గర్వపడ్డాను.

నాన్నగారు బడినుంచి వచ్చేటప్పుడు ఆర్గాస్‌కి రొట్టె తేడం నాన్నకలవాటు. ఆయనరాకకోసం ఆర్గాస్ ఎవరితో మాట్లాడకుండా ఎదురుచూస్తూ గుమ్మంలో కాసుకు కూర్చునేది. వీధిలోంచే నాన్న 'ఆర్గాస్!' అని పిలిచేవారు. ఆర్గాస్ ఒక్క గంతులో నాన్న దగ్గిరకెళ్ళి ఆయనకాళ్ళమీదపడి గారాబాలు గునిసేది.

ఆ రోజుల్లో మావూరు సర్కసు వచ్చింది. సర్కసులో కుక్కలచేత మంచిమంచి ఫీట్లు చేయించారు. ఇంటికివచ్చి నేనూ ఆర్గాసూ ఆ ఫీట్లన్నీ నేర్చుకునేవాళ్ళము. ఆర్గాసు వచ్చినప్పట్నుంచీ నేను చదువుకి ఉద్వాసం చెపుతున్నావని నాన్న అప్పుడప్పుడు కూకలేసేవాడు.

ఆర్గాసును విడిచి ఒక్క క్షణంకూడా ఉండలేకపోయేవాణ్ణి. ఆఖరికి ఓనాడు, ఎవ్వరికీ తెలియకుండా ఆర్గాసుని నాతోపాటు స్కూలుకి తీసికెళ్ళి మేష్టారు కుర్చీక్రిందవుండే ప్లాట్‌ఫారం అడు

గుని దాచాను మేష్టారువచ్చి కుర్చీలోకూర్చుని పాఠం చెబుతున్నారు నాప్రాణాలన్నీ ఆర్గాస్‌మీదనే వున్నాయి ఆ ప్లాట్‌ఫారం నగదల్లోంచి దానితోక, సరిగ్గా మేష్టారుకాళ్ళ మధ్యకి పొడుచుకువచ్చింది క్లాసులోకూర్చున్న ఓకుర్రాడు కొంటెతనంగా "మేష్టారోయ్! మీ కాలికింద పాముందోయ్!" అని పెద్దకేకవేశాడు మేష్టారు హడలిపోయి కుర్చీతోసహా వెనక్కిపడ్డారు క్లాసంతా చాలాగందరగోళమైంది ఆర్గాసు నేంచేస్తారోనని నేను హడిలిపోయాను 'కుక్క తోకండీ' అని ఇంకోకుర్రాడు పకాలుననవ్వాడు మేష్టారు గొడుగుకామతో ఆర్గాసుని పొడవడం ప్రారంభించారు నన్ను పొడిచినట్లు నేను బాధపడ్డాను ఆఖరికి మెల్లిగాతప్పించుకుని ఆర్గాస్ బైటకి పరుగెత్తింది నేనూ దానివెంట పరుగెత్తాను మేష్టారు జరిగిందంతా మానాన్నతో చెప్పారు

ఆర్గాసుతో నేను సర్కస్‌ఫీటు చేస్తాంటే నాన్న విసురుగావచ్చి నన్ను ఓదెబ్బ కొట్టారు ఆర్గాసు ఎగిరి నాన్న చెయ్యికరిచింది ఆయన కంత ఒళ్ళు తెలియలేదు పరుగెత్తుకెళ్ళి పేపబెత్తంతీసుకొచ్చి ఆర్గాసుని ఒళ్ళుహూనమయేలాకొట్టారు

"నాన్నా, ఆర్గాసుని కొట్టకండి! నాది తప్పు! నేనే దానిని స్కూలుకి తీసికొని వెళ్లాను అది నాతోరాలేదు నాన్నా!" అని నేను గట్టిగాయేడుస్తూ ఆర్గాసుమీద వాలి, దానికి దెబ్బలుతగలకుండా ఉండేందుకు ప్రయత్నించాను, దానికి తగలవలసినదెబ్బలన్నీ నాపీపు భరించింది

"ఛండాలపుకుక్కా! రోజూ రొట్టిఅందించే నాచేతిని చూడు,ఎలా లోతుగా కాటుపడేలా కరిచిందో! దీన్ని ఇంట్లోంచి

తరిమివేయాలి విశ్వాసంలేదురా దీనికి! పైగా అమ్మా! నీసంగతంతా ఈవేళ మేష్టారు చెప్పారులే! కుక్కవచ్చినప్పణ్ణించీ పుస్తకంముట్టుకున్నపాపాన పోయావురా! కుక్కల రాజా వవుతావా! మొన్న బూరుగుపూణ్ణించి కరణంగారొచ్చారు వాళ్ళకు మంచి కుక్కపిల్ల కావాలన్నారు ఆర్గాసు నిచ్చేస్తాను అప్పుడు నువ్వు బాగుపడతావు" అంటూ నాన్న కోపంగా లోపలి కెళ్ళిపోయారు

ఆర్గాసుకి బాగా దెబ్బలు తగిలాయి మూలుగుతూ నావొళ్ళో పడుకుంది నామట్టుకు నాకు వీపు చాలా పోటుపెట్టడం మొదలెట్టింది నిమ్మళంగా ఆర్గాసుని తీసుకొనివెళ్ళి దాని మంచంమీద పడుకోబెట్టి, పక్కనిదానిమీదతలవాల్చిఏడుస్తూ కూర్చున్నాను ఎప్పుడుపట్టిందో నిద్ర నాకే తెలియదు అమ్మ వచ్చి నన్నులేపి తనదగ్గిర పడుకోబెట్టుకుంది రాత్రంతా అమ్మ నావీపు తడుముతూ ఏడుస్తూనే వుంది నేను జాలిగా అమ్మ గుండెల్లోకి దూరుతూ "అమ్మా! ఆర్గాసు " అని కుమిలి కుమిలి ఏడ్చాను తెల్లారింది ఆర్గాసు నా ఈలకి లేవలేక లేచింది తోకాడిస్తూ

ఎందుకో దాని కపరిమితమైన బెంగ పట్టుకుంది అస్తమానం కళ్ళమ్మట నీరు కారుస్తూండేది నాన్న దానికి సింహస్వప్నమై పోయారు

మునపట్లా సాయంత్రంపడేసరికి రొట్టెకోసం గుమ్మంలో కూర్చుని ఎదురు చూస్తూండడం మానేసింది ఆవేళ కరిచి నప్పటినుండీ నాన్నకూడా, ఆర్గాసుని చిన్నచూపు చూస్తూ వచ్చారు. ఆర్గాసుని చూస్తూంటే ఎందుకో నాకు పట్టరాని

దుఃఖం వస్తుండేది స్కూలుకి వెళ్ళేవాణ్ణన్నమాటేకాని ప్రాణాలన్నీ అగ్గాసుమీదనే వుండేవి— ఏ నిమిషాన్ని, ఆ మాయయముడు బూరుగుపూడికరణం వచ్చి నాన్న నడిగి అగ్గాసుని తీసుకుపోతాడో నని

ఇలా కొంతకాలం గడచింది అగ్గాసు పెరిగి పెద్దదైంది ఓనాడు దానితో ఆడుకుంటూంటే అగ్గాసు కుడికన్నులో తెల్లనిమచ్చ కనిపించింది చొక్కాతో దానికన్ను గట్టిగా తుడిచాను కాని ఆ తెల్లమచ్చ పోలేదు నాకు ఆమచ్చ గురించి ఏంతెలిసింది కాదు ఓనాడుప్రొద్దున్న నేను ఈలవేసి పిలుస్తే పరుగెత్తుకుంటూ వచ్చి గోడకేసి తలకొట్టుకుని అగ్గాసు చాలాసేపు ఏడ్చింది నేను గాభరాపడి దగ్గిరకి తీసుకుని, తల దువ్వుతూ దానికళ్ళల్లోకి చూచాను ఎడంకన్నులోకూడా తెల్లమచ్చ కనిపించింది అమ్మతోవెళ్ళి ఈసంగతి చెప్పాను అమ్మవచ్చి అగ్గాసును చూచి "అమ్మో, అయ్యో, అగ్గాసు కళ్ళల్లో పువ్వులేశాయిరా, ఎందాకో?" అని విచారించింది అగ్గాసుని ఆస్పత్రికి తీసికొని వెళ్ళమన్నారు నాన్న డాక్టరు చూసి "ఆపరేషన్ చెయ్యడానికి వీల్లేదు మందువేస్తాను" అని దానికి నేత్రవైద్యం ప్రారంభించారు ఎంతో దీక్షతో నేను దాన్ని ఎత్తుకుతీసికెళ్ళి మందు వేయిస్తూ వచ్చాను కొంత మట్టుకు నయమైంది కానిఅంతకన్నా ఇంకనయమవదన్నారు డాక్టరు నా కేమీ పాలుపోయిందికాదు

ఆవేళ శనివారమవడంచేత నాన్న ఇంటిదగ్గిరే వుండిపోయారు. నేనుమాత్రం స్కూలుకి వెళ్ళవలసివచ్చింది. బాగా చీకటిపడ్డాక స్కూలునుంచి ఇంటికి వచ్చాను మామూ

లుగా వస్తానే ఈలవేస్తూ ఆగ్గాసుని పిలిచాను కాని, అది రాకపోడం చూసి గబగబా అమ్మదగ్గరకి పరుగెత్తి ''అమ్మా! ఆగ్గాసేదీ?'' అని అడిగాను

"నాయనా నేనేం చెయ్యను ఆ బూరుగుపూడి కరణం వచ్చాడు మీనాన్న ఆగ్గాసు కంటిజబ్బుగురించి చెప్పారు 'మా వూళ్ళో చాలా మంచి నాటువైద్యు డున్నాడండీ. మంచి మందువేసి కళ్ళు బాగుచేస్తాడు మీకుక్కని నాకిచ్చివేయండి. నేను కళ్ళు బాగుచేయించి పెంచుకుంటాను' అని అన్నాడు రా నాయనా! నాన్న ఆగ్గాసుని ఇచ్చేశారు నేను ఎన్ని విధాలో ఇవ్వొద్దని చెప్పాను 'వాణ్ణి నువ్వే పాడుచేస్తున్నావు పైగా దానికళ్ళుకూడా పాడైపోయినాయి ఆయన దానికి చికిత్స చేయించి పెంచుకుంటా నంటూంటే నువ్వు అడ్డు పడతా వెందుకు' అని నాన్న నన్ను కూకలేశారు నే నేం చేసేది చెప్పు అఘూ!" అని అమ్మ కంటతడి పెట్టుకుంది నాకూ పట్టరానిదుఃఖ మొచ్చింది ఆగ్గాస్ పడుకునే మంచం దగ్గిర కెళ్ళి నేనూ చెల్లాయీ కాదామరె త్తినట్లు ఏడ్చాము.

ఆ రాత్రి నాకు ఒళ్ళు తెలియనంతజ్వరం వచ్చింది. ఆగ్గాసుగురించి రాత్రంతా వులిక్కిపడుతూ పలవరించానుట నేను జ్వరంతో బాధ పడుతూండగానే బూరుగుపూడి కరణం నాన్నకో వుత్తరం రాశారు

''. . . ఒకవేళ దారితెలిసి, మళ్ళీ మీా ఇంటికి పారిపోయి వస్తుందేమోనని, ఆవేళ రెండెడ్ల బండిమీాద ఇక్కడికి తీసుకువచ్చాను ఇక్కడికి వచ్చినప్పణ్ణించీ తిండి తినడం మానేసింది. బొత్తిగా ఇరవైనాలుగుగంటలూ కట్టివేయడ మెందు

కని నిన్న నోమాటు వదిలాను కాని, అది వదలగానే పారి పోయింది ఈ చుట్టుపక్కల వూళ్ళన్నీ పాలేరాళ్ళచేత గాలిం చాను ఎక్కడా దొరకలేదు అక్కడికి మీ ఇంటికి వచ్చే సిందని తెలుస్తాను వెంటనే యే సంగతీ నాకు తిరుగు టపాలో వ్రాయించకోరుతాను ”

నాన్న బాధ చూడాలి ఆయనచేసినపనికి అపరిమితంగా పశ్చాత్తాపపడడం ప్రారంభించారు ‘‘అయ్యో ! ఆగ్రాస్ యే బండికింద పడిపోయిందో కళ్లు కనిపించక! ఎంతపాపంచేశాను’’ అని రోజూ అనుకునేవారు నాకు ప్రపంచమంతా మీదపడి పోయినట్లు అనిపించింది ఛీ ! ఎందుకు బ్రతకడం ! అనుకు న్నాను ఆగ్రాస్ లేకపోవడంవల్ల ఇల్లంతా ‘బావు’మంటూంది. ఆ మువ్వల చప్పుడు వినిపించడం లేదు నాన్న దగ్గిర కెళ్ళి “నాన్నా ! మనంకూడా వెతుకుతే దొరుకుతుందేమో !” అన్నాను పాపం ! నాన్న అన్నయ్య నిచ్చి నన్ను సైకిలుమీద వెతికేందుకు పంపారు అన్నయ్యా నేనూ, రెండురోజులు, చుట్టుపక్కల వున్న పల్లెటూళ్ళనూ, తోటలనూ గాలించి వేశాము ఎక్కడా ఆగ్రాస్ ఆ వైపులకివచ్చిన వైనమైనా దొరకలేదు ఆఖరికి నిరాశ చేసుకొని అన్నయ్యా - నేనూ ఇంటికి చక్కావచ్చాము.

ఆగ్రాస్ పారిపోయి పదిహేను దినాలైంది జెంగిచేత నా ఆరోగ్యం బొత్తిగా పాడైపోయింది. అస్తమానం ఆగ్రాస్ పడుకునే మంచం, అన్నంతినే మూకుడూ చూస్తూ, యేడు స్తూండేవాణ్ణి నేను పిచ్చివాణ్ణయిపోతానసే భయంచేత అమ్మ

ఆ మూరుడూ, మంచం అటకమీద పెట్టేసింది ఆఖరికి ఆర్గాన్ చిహ్నంగా యేది మిగలలేదు - ఒక్క నా బెంగతప్ప!

ఆ రోజుల్లో నాన్న మేఘసందేశాన్ని తెలుగులో వ్రాస్తున్నారు ఓరోజు రాత్రి మంచంవేసుకొని నాన్న వసారాలో పడుకున్నారు అర్ధరాత్రివేళ లేచి, యేదో శ్లోకం గురించి ఆలోచిస్తూ మంచంకిందవున్న పొడుం కాయకోసం వంగి తడుముకూంటే చేతికి మెత్తగా యేదో తగిలిందట! ఏమిటో అని చెప్పి మొదట ఉలిక్కిపడి తర్వాత ఆర్గా నేమో నని నాన్న 'ఆర్గాన్!' అని పిలిచారట ఆర్గాన్ లేవలేక లేవలేక లేచి ఆయన కాళ్ళమీద పడి మూల్గుతూ పడుకుందట. నాన్న వెర్రి ఆనందంతో 'అమ్మా! అమ్మా! ఆర్గాన్ వచ్చిందిరా! తలుపుతియ్యి!' అని పెద్ద కేకవేశారు నేను గభాలున లేచి తలుపు తెరిచేప్పటికి, ఆర్గాన్ పాకుకుంటూ నామీద వచ్చిపడింది నా ఆర్గాన్! నా ఆర్గాన్! అబ్బా! ఎంత యేడ్చిందో నేను చెప్పలేను! ఇంట్లో అందరిదగ్గిరకీ ఒక్కొక్కమాటు వెళ్లి ముఖం కాళ్ళమీదపెట్టి యేడవడం మొదలెట్టింది

నా ఆర్గాన్ చిక్కి శల్యమైపోయింది ఎముకలన్నీ బైటికి వచ్చేశాయి దానికాళ్లు రోళ్ళలా వాచిపోయాయి. కళ్ళు కనిపించకపోడంచేత ఎక్కడెక్కడో తలకి దెబ్బలు తగిలించుకుంది ఇన్నాళ్ళపట్టీ దారితెలియక ఎన్నెన్నివూళ్లు తిరిగిందో? నా ఆర్గాన్ నా కోసం ఎంతయేడ్చిందో!

ఆర్గాన్కి ప్రయాణ బడలిక ఎక్కువైపోయింది పడుకున్నది అలానే పడుకునే వుండేది పిలుస్తే కళ్లు మూసుకునే

తోక ఆడించేది! నాన్నా నేనూ రోజూ ప్రొద్దున్నా సాయంత్రం తైలంరాసి వేడినీళ్ళ కాపడం పెట్టేవాళ్ళము ఆగ్రాస్ బొత్తిగా తిండితినడం మానేసింది డాక్టరుకి తీసికెళ్ళి చూపించాను తలకిబాగా దెబ్బ తగలడంచేత సెప్టిక్ జ్వరం వచ్చిందన్నారు ఏం దారి? నేను డాక్టరుని ప్రాధేయపూర్వకంగా 'ఆగ్రాసుని బ్రతికించండి' అని వేడుకున్నాను డాక్టరు, ఎన్నో విధాల మందులువేసి ప్రయత్నించారు కాని జ్వరం తగ్గముఖం పట్టలేదు అంత జ్వరంలో కూడా 'ఆగ్రాస్!' అని పిలిస్తే తోక కొద్దిగా ఆడించేది

చివరకి ఓనాడు రాత్రి, స్పృహలేకండా పడుకుంది ఆగ్రాస్ నా తొడమీద దాని తలపెట్టుకు రాత్రంతా ఏడుస్తూ కూర్చున్నాను రాత్రి రెండో, మూడో వుంటుంది ఆగ్రాసు కదిలింది, కళ్లు తెరిచింది నా వైపు ఒక్కసారి చూసింది 'ఆగ్రాసు!' అని ఏడుస్తూ దానిచెవిలో పిలిచాను కళ్లు ఒకసారి తెరిచి నా ఒళ్ళోకి లోపలగాజరిగి, కళ్లు మూసింది మళ్ళీ కళ్ళు తెరవనేలేదు

నాన్న కంటతడిపెట్టుకోడం నే నెప్పుడూ చూడలేదు. కాని, ఆగ్రాసు చచ్చిపోయిందని నాన్న కంటతడి పెట్టుకుని "నేనే, కారకుణ్ణి నేనే! ఎంతపాపం చేశాను' అన్నారు

ఇప్పటికీ ఆగ్రాసుని తల్చుకుంటే గొంతుక బొంగురుపోతుంది!

అవిధోరణి

వీరభద్రం [illegible] వేశం కలవాడు. కాల కషంగా చ[illegible] సనాతనుడూ కాడు, ఇటు అను[illegible] యుగసంధి పురుషుడు అందుకే సుఖానికి [illegible] దాసుగాని, వీబూడీ, కంకణం కట్టూ పెట్టుకుంటాడు [illegible] పరీక్షకి చదువుతూ పాశ్చాత్య సాహిత్యా[illegible] కలువేశా[illegible], చివరకు విశ్వ విద్యాలయ ప్రవేశా[illegible] దాటి [illegible] ఎమ్[illegible] చదువుకూ[illegible] పాతసంధా [illegible] అని [illegible] విద్యా[illegible]కి [illegible]. వ్యక్తిత్వా[illegible], సాం[illegible] మాటకలిపి[illegible] తాయని అతని వాదం.

శాస్త్రీయకళ్లినే చాలు [illegible] గ్రంథాలయం లో కూర్చుని [illegible] ఎ[illegible] చదివేవాడు ఒకటిరెండు సార్లు గ్రంథాలయాధికారి వీరభద్రం [illegible] తెలియక తలుపులు తాళాలు వేసి వెళ్లిపో[illegible] తెల్లారి పది గంటలకి తిరిగి తలుపులు తెరిస్తే [illegible] నవ్వుతూ [illegible] పుస్తకాలు [illegible] యత్నంలో ఇతను [illegible] ఫిర్యాదు చేయడం [illegible] మనిషి కాడని వీరభద్రాన్ని మందలించి, ఎప్పుడూ మూలగా గ్రంథా

లయంలో కూర్చుని చదువుకోనియ్యకుండా, గ్రంథాలయాధికారి దగ్గరగా ఇతనికికూడా స్థానమిచ్చారు.

మాతోపాటు వీరభద్రంబజారుకొచ్చి నెప్పుడూ, పేర్లు రాసివుండే పిప్పరమెంట్లు కొనేవాడు ఎందుకవి కొంటాడో అని ఆశ్చర్యంగా వుండేది 'If you love me, prove it' 'Life without love is garden without bloom, 'Forget me not, మొదలైన ప్రేమసూక్తులుండే పిప్పరమెంట్లనే కొనేవాడు ఈ విధంగా కొనడానికో గాథ వుందట

వీరభద్రం క్లాసులో ఓ బక్కచిక్కిన క్రైస్తవుల అమ్మాయి వుండేది ఇతని దేశభాషల మీద, ఇతని సుందరమూర్తిమీద ఆమె ఎప్పుడూ నవ్వుతూండేది ఆమె నవ్వులను శ్లోకాలు చదువుతూ ఎన్నోరకాలైన అర్థాలు చెప్పేవాడు పిప్పరమెంటు బిళ్ళలతో, ప్రేమ నాటకం సాగించేవాడట. ఆమె క్రింది గేలరీలో కూర్చునేది, తాను పైగేలరీలో కూర్చుని ఆ పిప్పరమెంటుబిళ్ళలను ఆమెవైపు పడేట్టుగా కేరమ్సు ఆడేవాడు ఆమె ఉలిక్కిపడి పిప్పరమెంటుతీసి పైని వ్రాసివున్నది చదువుకుని ఏవగింపుతో వీరభద్రంవైపు అసహ్యంగా చూసేదట దరిమిలా ఈసంగతంతా నాకు తెలియగానే—

"అదేం ప్రణయంరా! పిప్పరమెంట్లతోటిరా!" అని అడిగితే "పూర్వం పుష్పబాణాలు సంధించడం వుండేది, ఇప్పుడు నవనాగరికులం కాబట్టి పిప్పరమెంట్లబాణాలు వేయాలిరా" అని సమాధానమిచ్చాడు

వినాయకచవితి వచ్చింది హాస్టల్‌లో అందరం కలిసి చవితినాడు పూజలు వైభవంగా చేశాము వీరభద్రంమాత్రం తనగదిలోనే పూజలు సాగించాడు

'అదేంరా?' అని అడిగితే 'ఆత్మ పరమాత్మలఐక్యత కల్గాలంటే, ఏకాంతసేవ చేయాలోయ్' అని అర్ధనిమీలిత నేత్రాలతో బరువుగా సమాధానమిచ్చాడు

'పూజాసరంజాం ఏంలేందే,ఏం పెట్టి చవితిచేసుకున్నా వురా వీరభద్రం?'

''ఏముందిరా అబ్బాయి! మనవాడున్నాడుగా చిత్రకారుడు... నగ్నచిత్రాలనుఅద్భుతంగా గీసేమహామేధావి లక్ష్మణ్! వాడిచేత వినాయకుడిబొమ్మ ఒకటి గీయించి, జిగురుతో గోడకు అంటించాను మడికోసం చాకింటిమడత తీసి కట్టుకున్నాను విభూతిపండ్లూ, కుంకంబొట్లం సమయాని కెవడో దొంగిలించాడురా! ఏంచేయను! ఇంత క్యూటెక్యూరా పౌడరు విభూతిలాపెట్టుకుని, ఎర్రసిరాబొట్టుపెట్టుకున్నాను ఇంక ధూప దీపనైవేద్యాలగురించి అడుగుతావేమో! ధూపం కొనితేవాలా బాబూ! నా గదివెనకాతల ఎప్పుడూ రావణాసురునికాష్టంలా మ్యునిసిపాలిటీవారి ధర్మమాఅంటూ- పెంట తగులపడుతూనే వుంటుందిరా! ఒకసారి కిటికీతలుపు తెరిచాను గుప్పుమని ధూపం గదిఅంతా అలుముకుపోయింది వినాయకుడు ఉక్కిరిబిక్కిరైపోయివుండాలి ఇంక దీపంమాటంటావా ఈ నవనాగరికపుదినాల్లో - పైగా ఈ ఎద్దడిదినాల్లో హారతికర్పూరం ఎక్కడ దొరుకుతుందిచెప్పూ? అందుకని ఎలక్ట్రిక్‌లైటు స్విచ్చి ఒక్కసారివేసి, హారతి ఇచ్చాను, నైవేద్యం

సంగతంటావా ? పెప్పెరమెంటు నైవేద్యం పెడుతూ దొడ్లోకి తీసికుపోయే చెంబులో పలుదోంపుల్ల వేసి గంట వాయించాను ''

నేను నవ్వలేక కడుపుపట్టుకు కూర్చుండిపోయాను! అమ్మా! వీరభద్రం ఎంత తెలివైనవాడు!

2

ఎంత చదువుకున్నా, ట్రయినింగ్ ఒకటి వుందిగా, ఉపాధ్యాయపదవిస్వీకరణార్హతకి! శంఖంలో పోస్తేనే తీర్థం అవుతుందన్నవాకులు మన ప్రభుత్వంవారు ఆకాస్త ఆనమాయితీ కూడా తీర్చారు. అందుకు వీరభద్రం బి ఇ డి కూడా చదివాడు. మన స్తత్వశాస్త్రం క్షుణ్ణంగా చదువుకుని మాంట సరి విద్యావిధానంలో కూడా పాండిత్యం సంపాదించుకున్నాడు

భగీరథ ప్రయత్నం చేసి, ఒడిపంతులుగా వీరభద్రం ఒక పాఠశాలలో కుదిరాడు. విద్యా విధానంలో చాలా ప్రావీణ్యం కలవాడని, వీరభద్రాన్ని ఓనమాల తరగతికి పాఠం చెప్పమన్నారు. తాను చదువుకున్న విద్యావిధానాల నన్నిటినీ ఆచరణలో పెట్టేందుకు వీరభద్రం నడుం బిగించి, ఎంతో ఉత్సాహంతో పనిచేయ సాగించాడు. పిల్లవాడు ఏపని చేసినా ఉపాధ్యాయుడు అడ్డుతగలకూడదనీ, విద్యార్థి ఏధోరణిలో పడితే ఆధోరణే ఉపాధ్యాయుడు అనుసరించాలనీ వీరభద్రం ఆదర్శం. అప్పుడే కుర్రవాని ప్రతిభా వ్యక్తిత్వం చేష్టల్లోనే గోచరమవుతాయని, స్వాతంత్ర్యం అంటే ఏమిటో, పిల్లవానికి చవిచూపడం అదేమార్గమని వీరభద్రంమతం

ఒక పిల్లవాడు పుస్తకం చదవకుండా చింపేవాడు వీరభద్రం చూస్తూ ఊరుకునేవాడు

'మేస్టారూ! నాకు పడవచేసి పెట్టరూ!'

'నాకు రంగురంగుల గాలిపటం కావాలండీ!'

'మాకు కత్తిపడవ చేయడమూ వచ్చునండీ!'

'నాకు పెద్ద గాలిబుట్ట కావాలండి!'

వాళ్ళు చింపిన పుస్తకాలతో పిల్లలకి కావలసినవన్నీ చేసిపెట్టే వాడతను. పిల్లల తల్లిదండ్రులొచ్చి వీరభద్రం గురించి హెడ్మాస్టరుకి ఫిర్యాదుచేస్తే—'చూడండి! మా పిల్లాడు గొప్ప నావికుడవుతాడు — కాగితప్పడవల మీద వాడికి ఎంత ఇష్టమని! ఒకరోజు నా స్వప్నంలో మా అబ్బాయి పెద్ద నౌకాదళనాయకుడుగా కనబడ్డాడు'' అని వీరభద్రం సహృదయ పూర్వకంగా ఆగ్రహానికి గురి అవటాన్ని కరిగించి కబుర్లంటూ సమాధానం చెప్పాడు

బుల్లి సీత వుండేది క్లాసులోకి రావడంతోనే గోడకి ఆనుకుని నిద్రపోయేది ఆ అమ్మాయిని లేపకుండా భుజాని వేసుకుని వాళ్ళింటికి తీసుకెళ్ళి దిగపెట్టేవాడు వీరభద్రం

''మా అమ్మాయి నిద్రపోతే, రెండు కొట్టి లేపి పాఠం చెప్పాలిగాని ఇలా పడుకోబెట్టడి, దాన్ని భుజానవేసుకొని తీసుకురావడమా?'' అని వాళ్ళంటే, ''నిద్రపోతున్న పసిపాపని లేపకూడదు ఎంతసేపు నిద్రపోతే అంత మంచిదండి పిల్లలు ని

పోతూన్నప్పుడే ఎరుగుతారు!" అని వీరభద్రం తిరిగి స్కూలుకి చేరుకొనేవాడు.

ఇంక నాల్గో తరగతి [illegible] మాట చెప్పనే అక్క-లేదు. [illegible] లా [illegible] చెప్పలేదుకొనేవాళ్ళు [illegible] కోటికాయలూ, [illegible], ఏడుపులూ, పక్క [illegible] వీరభద్రంక్లాసు ఒక [illegible] వీరభద్రం హుషా రిస్తూండేవా[illegible] అబ్బాయి కుస్తీలో చెయ్యి [illegible] స్కూలుకొచ్చి-

"ఏమయ్యా! [illegible] గాలా వుంచండి కాని మీ కళ్ళు [illegible] కుంటూంటే చూస్తూ ఊరుకోవడమేనా? [illegible] పడదీసి మందలించడ మేమైన వుందా [illegible]? [illegible], మా వాడి చెయ్యి ఎలా విరిగిపోయిందో" అని [illegible] తెలిచాడు

"[illegible]యా! అనుభవం [illegible] ఉత్తమమైన విద్య మరొకటి లేదండి. ఎన్ని పుస్త[illegible] ప్రపంచంలో బ్రతక నేర్చేవాడికి పుస్తకా[illegible] [illegible] నమ్మండి.. ఇప్పుడు మీ వాడి చెయ్యి [illegible] అనుకుందాము దాని వల్ల ఎంత అనుభవం [illegible] మీరు గమనించ లేకుండా వున్నారు [illegible] దని కుర్రాడు గ్రహించి [illegible] అంటే ఈ [illegible] అతనిలో అహింసాబీజాలు నాటుకున్నా [illegible] అశోక చక్ర వర్తి చేసిన కళింగయుద్ధం."

"చాల్ చాల్లేవయ్యా! నువ్వు స్కూలుమాష్టరీకి తగవు" అంటూ తాప్పేస్త్రాంగారు గుసగుస లాడుతూ వెళ్ళిపోయారు

వీరభద్రావల్ల కల్గుతున్న ఇబ్బందులు గ్రహించి హెడ్మాస్టరుగారు అతణ్ని తెసేమరోక స్కూలుఫైనలు తరగతి పాఠం చెప్పమని వేశారు వీరభద్రం చెప్పవలసిన తరగతి ఆడ మొగ విద్యార్థుల కలగలుపుగాయి పాఠ్యగ్రంథంలో శృంగారం గురించిన పద్యాలున్నాయి

వీరభద్రానికి శృంగారం గురించి వింతవింత ఉద్దేశాలున్నాయి మనదేశ యువకబృందానికి, చిన్నప్పటినుంచీ శృంగారంతో పరిచయం చేయకపోవడంచేతనే వాళ్ళు అవినీతికరంగా ప్రవర్తిస్తున్నారనీ, తత్ఫలితంగా క్రీగంటిచూపులకూ అసహ్యకరమైన ప్రవర్తనలకూ లోనవుతున్నారని వీరభద్రం అభిప్రాయము పాశ్చాత్య సంఘాల్లో పిల్లలకి, చిన్నప్పుడే తల్లి దండ్రులు శృంగారంగురించి చెప్తారుట అందుకే ఆ దేశాలలో యువతీయువకులు ఎరమరికలేకండా ఎంతో చనువుగా ఎటువంటి ఉద్రేకాలకూ లొంగిపోకుండా మసలుతారట అటువంటిఊహాలు నాటుకుపోయిన మనస్సులో వీరభద్రం ఆ శృంగార పద్యాలను ఎడమరచి పాఠం చెప్పేవాడు మొగపిల్లలు ఆనందించేవారు కాని, ఆడపిల్లలుమాత్రం అవమానించినట్లుగా బాధపడుతూ చినాలున లేచి వెళ్ళిపోయేవారు

ఓసారి, ఓఅబ్బాయి ఓఅమ్మాయికేసి అదోమోస్తరుగా చూడడం మొదలుపెట్టాడు ఆ అమ్మాయి వీరభద్రం

తో "చూడండి, మాష్టారూ, ఆ అబ్బాయి ఉత్తపోకిరీలండీ అసమానం నామైపే చూస్తాడు" అని కంటతడిపెట్టుకుంటూ చెప్పితే, వీరభద్రం ఎటువంటిజోక్యం కలిగించుకోలేదు మేస్టారు మూకీభావం చూసి ఆ అబ్బాయి చాలాదూరం వెళ్ళాడు ప్రేమ దాడులుచేశాడు ఆ పిల్ల తండ్రి వీరభద్రందగ్గిర కొచ్చి "మీ కేమైనా మతివుందా లేదా ? పిల్లల్ని పాడుచేస్తున్నారు, మీరు! చూడండి మీ ఉద్యోగం ఏమవుతుందో!" అని మీద విరుచుకుపడ్డాడు

"అయ్యా! మీరు తసనాతనులు! చూడండి! మీ అమ్మాయీ, ఆ అబ్బాయీ . ప్రేమైకజీవులు! ఆ కుర్రవానిలో జనిస్తూన్న ప్రేమను నే నెట్లా అరికట్టగలను? ప్రేమవాహిని నాపగల వారెవరూ లేరు 'దైవమే ప్రేమ' అన్నారు పెద్దలు అటువంటి ప్రేమస్వరూపునికి - ఆ కుర్రవానికి - నేను ఎదురు వెళ్ళగలనా? పైగా, విశ్వవిఖ్యాతి గడించిన లైలామజ్నూల మాదిరిగానే మీ అమ్మాయీ ఆ అబ్బాయీ వచ్చేతరంప్రేమికులకు మార్గదర్శకు లవుతారు! అటువంటి పేరు ప్రఖ్యాతులు గణించ నివ్వకండా వారిద్దరిమధ్యా ఎడబాటు కల్గించడం నా సాధ్యం కాదు, నా మతంకాదు స్వేచ్ఛ! స్వేచ్ఛ! అంటారు! ప్రేమించుకునేందుకు కూడా స్వేచ్ఛ కావాలి" అని గుక్క తిరగకుండా వీరభద్రం ప్రేమతత్వంగురించి ఉపదేశించబోతూంటే, ఆ అమ్మాయి తండ్రి "నోరుముయ్!" అంటూ వెళ్ళిపోయాడు

3

వీరభద్రం విద్యావిధాన ఫలితంగా పాఠశాలమూ సత్రాగుహాలకింద మారిపోయింది విచిత్రవిచిత్రమైన త్రివర్ణచిత్రాలతో గోడలు నిండిపోయాయి కాపీ ధర్మారావుగారి 'దేవాలయంమీది బూతుబొమ్మలు'క ఆ పాఠశాలగోడలు చిత్రపటవ్యాఖ్యాన మన్నమాట! చారిత్ర కాగారాలలో శాసనాలొకటి చెప్పారుగా చరిత్రకారులు! ఆ పాఠశాల గోడలనుంచి శాసనాలు శిలాక్షరాలుగా, తరతరాలవరకూ నిల్చిపోతాయి ఏ భూకంపంవల్లో, ఏ ఏటం బాంబు పతనంవల్లనో, అదీకాకపోతే కలియోగంలోనో వీరభద్రం పనిచేసిన పాఠశాల అమాంతంగా భూగర్భంలో చిరనివాస మేర్పరచుకున్ననాడు తరువాతితరం చారిత్రకపరిశోధకులు ఆపాఠశాలని మొహంజొదారో, హరప్పా క్రిందో లేక తక్షశిలా నలందా, నాగార్జునకొండ విశ్వవిద్యాలయాలక్రిందో పరిగణించి పెద్దపెద్ద భూతద్దాలతో గోడలమీద శాసనాలను చదివి, నమూనా ముద్రలను తీసికొని, ఆనాటి విద్యాసంస్థల గురించీ, ఆనాటి విద్యార్థిబృందం సంస్కృతీ లలిత కళల చాతుర్యం మొదలైనవాటిని గురించీ పరిశోధనలుచేసి, ఆంధ్రజాతి నాగరికతకి ఒకనూతనశక మేర్పరుస్తారు

అన్నట్లు కలియుగాంతంతర్వాత 'వాహిని'వారు మళ్ళా 'వందేమాతరం' చిత్రం తీస్తారు మొదటిచిత్రంలో నాయికతో

కలిసి నాగయ్యగారు హంపీప్రాంతంలో మధుమాసయాత్ర సాగిస్తూ ఆంధ్రసామ్రాజ్యవైభవం గురించి సీసపద్యంలో వాపోయినట్లు, వీరభద్రం పారశాలదగ్గిరకికూడా వచ్చి, దాని జీర్ణత్వం గురించీ, గోడలమీద త్రివర్ణచిత్రాలగురించీ వాపోతారు. 'అజంతా గుహాలు' ఆంధ్రుల పని బాపిరాజుగారు ఎలాగైతే అన్నారో, అలాగే వీరభద్రం పారశాల ఆంధ్రులదే నని నిరూపిస్తూ ఒక పెద్దవ్యాసం వ్రాస్తారు

ఇంకా విద్యార్థిబృందాలు, ప్రతి ఏడాదీ, ఆపాఠశాల చూచేనిమిత్తం వచ్చి మేష్టర్లకీ తోడివిద్యార్థినులకీ ఎటువంటి మారుపేర్లు(Nick Names)పెడితేబాగుంటుందో అనేవిషయం పై పరిశోధనలుచేసి కృతార్థులవుతారు బొమ్మలు గీయడానికీ, శాసనాలను వ్రాయడానికీ, వాడినరంగులపాళ్ళను తెలుసుకుందుకు కలంకారీవారొచ్చిచూచిపోతారు ఆమోాస్తరుగా వీరభద్రం పారశాల ఆంధ్రుల కొక పుణ్యక్షేత్ర మవుతుంది కళల కాకర మవుతుంది ప్రాచీన నాగరికతకు ఒక అపూర్వ చిహ్నమవుతుంది!

4

వీరభద్రం ఆపారశాలకి ఉద్వాసంచెప్పాడా? లేకపోతే ఏంచేస్తున్నాడని చదువరులకి ఆశ్చర్యం కల్గవచ్చును వీరభద్రం ఏంచేస్తూంటాడో అందరికీ తెలిసిన విషయమే! ఉద్యోగం

కోసం తాపత్రయపడుతూంటాడు లేకపోతే వీధిబడి ఒకటిపెట్టుకొని తన ఆదర్శాలఫలప్రాప్తికోసం తాపత్రయపడుతూంటాడు! అంతేగా!

ఉద్యోగానికి ఉద్వాసం చెప్పి వీరభద్రం మద్రాసు చేరుకొన్నాడు నిరుద్యోగులందరిమాదిరిగానే ఎక్కేగుమ్మం దిగేగుమ్మానికి అలవాటుపడి కొంచెం ఊపిరిపీల్చుకుందామని విక్టరీహౌస్ దగ్గిర నిలబడి వచ్చేపోయే జనాన్ని చూస్తూ నిలబడ్డాడు. ఇంతలోనే ఒక దృశ్యం కంటబడింది. ఒక పిల్లాడు సుద్దముక్కతో గోడమీద ఏదో 'చదివినవాడు' అని వ్రాసి పూర్తిచేయకుండా ఇటూ,అటూ చూస్తున్నాడు వీరభద్రం వెంటనే ఆ కుర్రాడిదగ్గిరకెళ్ళి "ఊ! 'చదివినవాడు ' ఏమిటి? పూర్తిచేయి మనస్సులో ఏముందో అది వ్రాసేయి!" అని తల నిమురుతూ లాలనగా బుజ్జగించాడు కుర్రాడు, అతనివైపు బిత్తరిగా చూస్తూ మాట్లాడకుండా పిచ్చిగీతలు గీయడం మొదలెట్టాడు

"అబ్బే! ఒకేసారి ఒకేపని చేయాలి వ్రాసింది మొదట పూర్తిచెయ్యి. తర్వాత బొమ్మలు గీద్దుగాని, ఛా! పెప్పెరమెంట్లు కొనిపెడతా? ఏది! 'చదివినవాడు..... ' తర్వాత? 'చదివిన వా డేమవుతాడు?" అని సోక్రటీస్ విద్యా పద్ధతి అనుసరించి ప్రశ్నలు వేయడం మొదలెట్టాడు కుర్రాడు వ్రాయడం మానేసి, పారిపోయేందుకు ప్రయత్నించాడు. వీరభద్రం పట్టువదలేకు "వ్రాయి!" అని గదమగానే వాడు కూనిరాగంతీయడం మొదలెట్టాడు చుట్టూ జనం మూగారు.

“ ‘చదివినవాడు.. !’ ఏమిటి బాబూ! నీకు తెలుసు భయపడుతున్నావా వ్రాయడానికి? ఎవ్వరూ ఏమీ అనరులే! నే నున్నానుగా!.. వ్రాయి మరి! ”

‘‘నాకు తెలుసు, ఆ తర్వాత ఏం వ్రాయాలో! రేడియోలో ఇటువంటి చిక్కుప్రశ్నలే ఎన్నో ఇస్తారు... నేను చెప్పనాండి?’’ అని మరోకుర్రాడు ముందుకు వచ్చాడు.

‘‘ఛప్! నువ్వు మాట్లాడకు వాడే రాస్తాడు!. ఏది బాబూ! ‘చదివినవాడు. ’ ఏమవుతాడు? దబ్బున రాయాలి మరి ’’

ఇంతలోనే, గుంపులోంచి ఒకాయన ‘‘గోడలమీద వ్రాస్తున్నందుకు లెంపలువాయించక ఇంకా ఆవాక్యం పూర్తి చేయమంటారేమిటయ్యా!. అయ్యయ్యో! ఇటువంటి ఆకతాయికుంకలే మరి ఇంటి ప్రహారీగోడలమీద బూతులూ, చండాలపు పేర్లూ వ్రాస్తున్నారు.. ప్రతిసాయంత్రం ఆఫీసు నుంచి రావడంతోటే, గోడలమీద వ్రాసే కారుకూతలకి సున్న కొట్టడం నానిత్యకృత్యమై పోయింది చూస్తారే! బుగ్గలు నులిపి, రెండు తగల్చండి ఇం కెప్పుడూ చెయ్యకండా!”

‘‘పిల్లల మనస్తత్వాలగురించి మీకు తెలియదు బాబూ! ఏదీ ‘చదివినవాడు.. ’ తర్వాత” వీరభద్రం చెంత నున్నవానితో “వచ్చిన చిక్కేమిటంటే వాడు రాసినంతవరకూ

అర్థరహితంగావుంది పిల్లలు ఏదిచేసినా సంపూర్ణంగా చేయాలి అప్పుడే వాళ్ళ మేధస్సుకి పదును కల్గుతుంది.''

‘‘అర్థంలేదు పెడర్థంలేదు పిల్లలచేష్టలకి అర్థం ఎక్కడుంటుందయ్యా" అన్నాడు మరొకడు

కుర్రాడు బారుమని ఏడ్వడం మొదలెట్టాడు చుట్టూ మూగినగుంపు రానురాను పెద్దదవడం మొదలెట్టింది

‘‘హిందువులూ, మహమ్మదీయులూ సోదరులే అంటారా?" అని ఒకగొంతు ప్రశ్న వేసింది.

‘‘ఏమో నాకు తెలియదు తూర్పు బెంగాలూ పంజాబూ వెళ్ళి చూడు" అని మరోగొంతు సమాధానం చెప్పింది

“ఎవరైతే నీ కెందుకు?. వ్యక్తిస్వాతంత్ర్యం వ్యక్తి స్వాతంత్ర్యం అంటున్నారుగా! ప్రస్తుతం సోదరులు కారు”

‘‘ఔనుకాని, ఆ కుర్రాడు హిందువుడా, ముసల్మానా?"

“ఎవరైతే మీ కెందుకు? ... బాబూ! ‘చదివినవాడు ...’ పూర్తిచేయి నాయనా ఆవాక్యం'' అన్నాడు వీరభద్రం విసుగత్తి

“ఒక్కకానీ ఇప్పించండి బాబయ్యా! పొద్దున్నించీ పాల చుక్కలేక పసిగుడ్డుగొంతుక యెండిపోయింది!''

"జాను! పాలమాట యేమిటి?"

"పాలగుండ"

"గుడ్డ రేషన్ మాట విన్నారా?"

"గుడ్డ రేషనింగ్ తగ్గించి కట్టెల రేషనింగ్ హెచ్చించారు"

"అందర్నీ దిగంబరులైపోయి వళ్ళంతా బూడిదపూసుకుని చలిమంట వేసికో మంటున్నారు, ఈచలికాలంలో"

"కూమ్ నదీతీరప్రాంతంలో చలిమంట వేసుకొనే దిగంబరస్వాములవారలు హెచ్చవుతున్నారట?"

ఇంతలోకే నెత్తిమీద మూకుడుటోపీ సవరించుకుంటూ, ముందు జాగ్రత్తకి లాఠీకర్ర గట్టిగా వాటంగా పట్టుకుని పోలీసు వచ్చి,

"ఏమి టిదంతా? పత్రికలద్వారా, మా కమీషనరుగారు జారీచేసిన ప్రకటన చూడలేదూ?"

"అబ్బే, ఏం లేదయ్యా...కుర్రాడు.. "అని నవ్వాడు పీమనిషి.

"కుర్రాడు...ఏమిటి? కుర్రాడు?" అని దబాయిస్తూ అడిగాడు పోలీసు.

"ఏదో సరదాగా ఓచిన్న విషయాన్ని గురించి చర్చించుకుంటున్నాము.. అంతే" అంది మరోగొంతు

"ప్రపంచశాంతి సమావేశం, ఎన్నోవంతుశాంతి ప్రపంచంలో స్థాపించా రంటారు?"

“ఏమో నా కేం తెలుసు! లండన్ లో స్కావ్యటల్స్, పత్రికల్లో చదివారా ? మా సంఘంలో జేరుతావా ?’

“రాబాబూ! ఆవాక్యం పూర్తి చేసేయి మరి!” విసుగ్గా వీరభద్రం పిల్లాణ్ని లాగబోయాడు

“ఏయ్! ఎవరు నువ్వు ?”

“ను వ్వెవరు ? కుర్రాడు. ” అని వీరభద్రం స్వవధానం చెప్పబోతూంటే

“ఎంత పొగరుబోతుతనం ? అయనని ‘నువ్వ’ టావా ? ఎవ రనుకున్నావు ? మా ఆయన! అంటే, అబ్బాయి తండ్రి అన్నమాట!” అని ఆమె కస్సుమంది

“ఏతే యేం చేయమంటావమ్మా ? సదుద్దేశంతో ష అబ్బాయిచేత ఆ వాక్యం పూర్తిచేయిద్దామని అనుకు మీ రావిధంగా ప్రవర్తించడం యేమంత బాగులేదు. . ఇది నేనే, ఓ సుద్దముక్క తెచ్చి మీవాడు రాసిన వాక్యం పూ చేస్తా! ‘చదివినవాడు. .’ తర్వాత యేమిటి ?” అని వీరభ బుర్ర గోక్కుంటూ వెళ్ళిపోయాడు
